

# ఎల్లో సింగం
# YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 235 | పేజీలు 12 | వెల 4/- | మంగళవారం 11 ఆగష్టు 2025




## జెండా మన గర్వం.. దేశభక్తి మన ధర్మం

- పింగళి వెంకయ్య.. తెలుగువారి తలపాటి, జాతికి గర్వకారణం
- ప్రతి ఇంట్లో తిరంగా.. ప్రతి హృదయంలో భారత్
- విభేదాలు మరిచి, భారతీయతను పలికే వేళ
- మోదీ నాయకత్వంలో భారత్.. ఆశాజనక ఆర్థిక శక్తి
- గుడ్ ఎకానమీ.. గొప్ప దేశం.. భారత్ మారుతున్నది, ఎదుగుతున్నది
- ఉగ్రవాదంపై ఉక్కుపాదం.. సైనికుల పట్ల శతశత నమనాలు
- 2047లో శతాబ్దపు భారతం.. ఏపీ అగ్రగామిగా మారాలి
- ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడాలి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

## సీఎం చంద్రబాబు నాయుడు నేటి(12.08.2025) పర్యటన వివరాలు

- ఉదయం 11.15 గంటలకు సచివాలయానికి వెళ్తారు.
- 11.30 గంటలకు స్త్రీ శక్తి పథకం అమలుపై సమీక్షిస్తారు.
- 12.15 గంటలకు సీఆర్డీఏపై సమీక్ష చేస్తారు.
- సాయంత్రం 04.35 గంటలకు 5వ బ్లాక్ లో జరిగే పీ4, స్వర్ణాంధ్ర - విజన్ వర్క్ షాప్ పై 175 నియోజకవర్గాల ప్రొఫెషనల్స్ తో వర్క్ షాప్ లో పాల్గొంటారు.
- 06.20 గంటలకు నివాసానికి చేరుకుంటారు .

# గమ్యం అభివృద్ధి.. మార్గం లాజిస్టిక్స్



- పోర్టులు-ఎయిర్‌పోర్టులను ఆర్థిక హబ్‌లుగా అభివృద్ధి
- సరుకు రవాణా కేంద్రంగా ఏపీ
- లాజిస్టిక్స్ కార్పొరేషన్‌తో సమగ్ర సమన్వయం
- షిప్ బిల్డింగ్ యూనిట్లకు కొత్త ప్రోత్సాహం
- శాటిలైట్ టౌన్‌షిప్‌లు.. ప్రగతికి ప్రణాళికాత్మక నిలయాలు
- మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- మారిటైం పాలసీలో మార్పులతో పెట్టుబడి వర్షం
- కంటైనర్ పోర్టుల విస్తరణకు ప్రాధాన్యత
- భవిష్యత్ వాణిజ్యానికి బలమైన మౌలిక నిర్మాణం
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు

ఏపీను భారత లాజిస్టిక్స్ రంగానికి కేంద్ర బిందువుగా అభివృద్ధి చేయడం మా లక్ష్యం. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, రైలు మార్గాలు, అంతర్గత జల రవాణా మార్గాల సమన్వయంతో, సరుకు రవాణాను వేగవంతం చేసి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి బలమైన దిక్సూచి కావడమే మా దృక్కోణం. సమగ్ర లాజిస్టిక్స్ కార్పోరేషన్ ద్వారా మౌలిక సదుపాయాల వికాసాన్ని శాస్త్రీయంగా చొప్పించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తూ, ప్రతి పోర్టు, ఎయిర్‌పోర్టును ఒక ఆర్థిక కేంద్రంగా మారుస్తాం. ఇది కేవలం మౌలిక నిర్మాణమే కాదు – ఇది భవిష్యత్ వృద్ధికి వేయబోయే పునాది.

**– సీఎం చంద్రబాబు నాయుడు**

### ఈ నెల 15 నుంచి

# ఒక్క మెసేజ్.. ౭౦౦ సేవలు

- మనమిత్ర ద్వారా డిజిటల్ పాలన
- అవేర్ 2.0 ఆవిష్కరించిన సీఎం
- వర్షపాతం, వరదలపై రియల్‌టైమ్ మానిటరింగ్
- రైతు చేలోకి డ్రోన్లు
- ట్రాఫిక్ ఉల్లంఘనలకు వాట్సాప్ చైతన్యం
- గ్రామాల వరకూ స్మార్ట్ సేవల విస్తరణ
- వార్తలు కాదు.. సమాచారం మించాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు





## ఎన్నికల నియమావళి ప్రకారమే బూత్‌ల ఏర్పాటు

- ప్రభుత్వ ప్రమేయం లేదు: హెూం మంత్రి అనిత స్పష్టం

- నోటిఫికేషన్ జారీ అనంతరం ఎలాంటి అభ్యంతరాలు లేవు
- రాజకీయం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లడం అనుచితం
- 11 నామినేషన్ల దాఖలుతో ప్రజాస్వామ్యానికి నిదర్శనం
- స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

# గమ్యం అభివృద్ధి.. మార్గం లాజిస్టిక్స్

- పోర్టులు-ఎయిర్‌పోర్టులను ఆర్థిక హబ్‌లుగా అభివృద్ధి
- సరుకు రవాణా కేంద్రంగా ఏపీ
- లాజిస్టిక్స్ కార్పొరేషన్‌తో సమగ్ర సమన్వయం
- షిప్ బిల్డింగ్ యూనిట్లకు కొత్త ప్రోత్సాహం
- శాటిలైట్ టౌన్‌షిప్‌లు.. ప్రగతికి ప్రణాళికాత్మక నిలయాలు
- మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులకు ఆహ్వానం
- మారిటైం పాలసీలో మార్పులతో పెట్టుబడి వర్షం
- కంటైనర్ పోర్టుల విస్తరణకు ప్రాధాన్యత
- భవిష్యత్ వాణిజ్యానికి బలమైన మౌలిక నిర్మాణం
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, ఆగస్టు 11(ఎల్లో సింగం):** ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పోరేషన్ ద్వారానే నిర్వహించాలని సీఎం సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. ఆపరేషనల్గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్ ల్యాండ్, మారి టైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. తక్కువ వ్యయం అయ్యే మార్గం ద్వారా సరుకులను రవాణా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే.. అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా పాత్ హోల్స్ లేకుండా ఉండాలి. అలాగే ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే వాటిని ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి." అని సీఎం చంద్రబాబు సూచించారు.

### మౌలిక సదుపాయాల చోదక శక్తిగా లాజిస్టిక్స్ కార్పోరేషన్

రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్ధంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పోర్టులు, ఎయిర్ పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి అవసర మైన సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలి. లాజిస్టిక్ కార్పోరేషన్ అనేది రాష్ట్ర ఆర్థికాభి వృద్ధికి గ్రోత్ ఇంజిన్ మాదిరిగా ఉండాలి. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. కుప్పం, దగదర్తి విమానాశ్రయాల నిర్మాణానికి సంబం ధించిన పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి భూసేకరణ పూర్తి చేసి పనులు మొదలుపెట్టాలి. ఈ ఎయిర్ పోర్టులను నేషనల్ హైవేలను కలిపేలా అంతర్గత రోడ్ల నిర్మాణం ఉండాలి. అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా దీనిని చేపట్టాలి." అని సీఎం చెప్పారు.

### పెట్టుబడులను ఆకర్షించేందుకు మారిటైం పాలసీలో మార్పులు

పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు సీఎం అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలి. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధి పై మీద మరింత దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది. అలాంటి పరిస్థితులు రాకూడదు." అని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ప్రకారమే పోలింగ్ బూత్ల ఏర్పాటు

**- రాష్ట్ర హెూం, డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత**




**అమరావతి, ఆగస్టు 11(ఎల్లో సింగం):** పులివెందుల, ఒంటిమిట్ట జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు సంబందించి పోలింగ్ బూత్ ల ఏర్పాటు అనేది ఎన్నికల సంఘం నియమావళి ప్రకారమే జరిగిందని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి గాని, ముఖ్యమంత్రికి గాని ఎటు వంటి ప్రమేయం లేదని రాష్ట్ర హెూం మరియు డిజాస్టర్ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగాంలో పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ ఒంటిమిట్ట, పులివెందుల జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు సంబందించి బూత్ ల ఏర్పాటుపై అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెల్పాలని నోటిఫికేషన్లను వరుసగా గత నెల 17 మరియు 19 తేదీల్లో జారీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఏ రాజకీయ పార్టీ ఎటు వంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడంతో ప్రతిపాదిత బూత్ లను ఎన్నికల సంఘం ఖరారు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎటు వంటి ప్రమేయం లేదన్నారు. అయితే ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ ప్రధాన ప్రతిపక్షపార్టీ నాయకుడు ప్రభుత్వంపై బురదజల్లేలా మాట్లాడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ పంచాయితీల ప్రాతిపదికగా ఒంటిమిట్ట, పులివెందుల జడ్.పి.టి.సి. ఉప ఎన్నికలకు బూత్ ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల్లో 15 బూత్ లు మరియు ఒంటిమిట్టలో 30 బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల్లో ఎన్నికలు అనేవి ఎప్పుడూ ఏకగ్రీమేనని, అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పులివెందుల జడ్.పి.టి.సి. స్థానానికి 11 నామినేషన్లు దాఖలు అవ్వడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికలు జరుగుచున్నాయని అంటానికి ఇదే నిదర్శనమని ఆమె తెలిపారు.

ఎన్నికల నియమావళి ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రెవిన్యూ, పోలిస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఎటు వంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ఉండేందుకై నేరప్రవృత్తి ఉన్నవారిని బైండ్ ఓవర్ చేయడం సాధారణమేనని, అయితే ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి పై నిందలు మోపడం సరికాదని ఆమె హితవు పలికారు.



నరసరావుపేటకు చెందిన కాసా నాగేంద్రమ్మ అనే వృద్ధురాలు రాజధాని నిర్మాణానికి విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి రూ.2,00,116 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# జెండా మన గర్వం.. దేశభక్తి మన ధర్మం



- పింగళి వెంకయ్య.. తెలుగువారి తలపాటి, జాతికి గర్వకారణం
- ప్రతి ఇంట్లో తిరంగా.. ప్రతి హృదయంలో భారత్
- విభేదాలు మరిచి, భారతీయతను పలికే వేళ
- మోదీ నాయకత్వంలో భారత్.. ఆశాజనక ఆర్థిక శక్తి
- గుడ్ ఎకానమీ.. గొప్ప దేశం.. భారత్ మారుతున్నది, ఎదుగుతున్నది
- ఉగ్రవాదంపై ఉక్కుపాదం.. సైనికుల పట్ల శతశత నమనాలు
- 2047లో శతాబ్దపు భారతం.. ఏపీ అగ్రగామిగా మారాలి
- ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడాలి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు 11(ఎల్లో సింగం):** కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంత ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరంగా అంటే కేవలం ఇంటిపై జెండా ఎగరేయడం కాదని, దేశభక్తిని పెంచే సంకల్పమన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు నేను హాజరయ్యానని, కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్నిస్తోందని అన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే మువ్వన్నెల జెండా' అని అన్నారు.



### పింగళి తెలుగువారు కావడం గర్వంగా ఉంది

'ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రం కాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీ గుళ్లకు గుండె చూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతు లచ్చన్న, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపై పుట్టడం మన అదృష్టం' అని అన్నారు.

### సమగ్రత విషయంలో దేశం ఎవరికీ తలవంచదు

'దేశ సమగ్రత విషయంలో భారత్ ఎవరికీ తలవంచదు. దేశ క్షేమం, భద్రత విషయంలో మనమంతా ఒకటే. కార్గిల్ యుద్ధం, పహల్గామ్ ఘటన జరిగినప్పుడు దేశ ప్రజానీకం ఒక్క తాటిపై నిలిచింది. నేడు ఉన్నది ధృఢమైన భారతదేశం. విశ్వగురువుగా అవతరిస్తున్న భారతదేశం. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి గట్టిగా బదులిచ్చాం. ఉగ్రవాదుల గుండెల్లో సైనికులు రైళ్లు పరుగెత్తించారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ చేస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### భారత్‌ది గుడ్ ఎకానమీ

'ప్రధాని మోదీ రూపంలో మన దేశానికి సమర్ధవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోదీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది 2047 నాటికి దేశంలో ఏపీ నెంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనపై సుంకాలు వేయడం తాత్కాలికమే. మనది గుడ్ ఎకానమీ. మన భారతీయుల సేవలు ప్రపంచానికి చాలా అవసరం. తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు 1991లో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. 1995లో ఐటీ విప్లవం వచ్చింది. దాన్ని మనం అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. ఐటీని ప్రమోట్ చేసేందుకు హైటెక్ సిటీ కట్టాం. నేడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ తీసుకొస్తున్నాం. యువత ఎక్కువగా ఉండే దేశం మనది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళదాం'అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.









## ఈ నెల 15 నుంచి

# ఒక్క మెసేజ్.. 700 సేవలు

- మనమిత్ర ద్వారా డిజిటల్ పాలన
- అవేర్ 2.0 ఆవిష్కరించిన సీఎం
- వర్షపాతం, వరదలపై రియల్‌టైమ్ మానిటరింగ్
- రైతు చేలోకి డ్రోన్లు
- ట్రాఫిక్ ఉల్లంఘనలకు వాట్సాప్ చైతన్యం
- గ్రామాల వరకూ స్మార్ట్ సేవల విస్తరణ
- వార్తలు కాదు.. సమాచారం మించాలి: సీఎం
- ఆర్టీజీఎస్‌పై సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి, ఆగస్టు 11(ఎల్లో సింగం):**
ఈ నెల 15వ తేదీ నుంచి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700 రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలన్నీ చూసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0 వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానంద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత మాత్రం వర్షపు నీరు వస్తుంది, కురిసిన వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీసీ కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు, తుపాన్ల వంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

### డ్రోన్ యూస్ కేసెస్ పెరగాలి

రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సీఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూస్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపైన సీఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

### డేటా లేక్‌తో సత్ఫలితాలు

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు.

మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూస్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈ-క్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు తక్కువగా ఎరువులు వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్స్ రూపు రేఖలు మారుస్తాం: మంత్రి నారాయణ

**13 ఉన్నత పాఠశాలలను వచ్చే జూన్ నాటికి అన్ని రకాలుగా తీర్చిదిద్దుతాం - పీ4 విధానంలో నగరంలోని 54 పాఠశాలల విడతల వారీగా అభివృద్ధి - వి.ఆర్ పాఠశాలలో అధిక శాతం మంది పిల్లలు సర్వేపల్లి కాల్వకట్ట, పెన్నాకట్ట, జాఫర్ నగర్ కట్ట మరియు కుసుమ హరిజనవాడకు చెందినవారే**

**నెల్లూరు, ఆగష్టు 11(ఎల్లో సింగం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 విధానంలో నగరంలోని 54 పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం అయన నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మూలాపేట ఏనుగు సుందర రామిరెడ్డి నగరపాలక ఉన్నత పాఠశాల ,జెండావీధిలోని పెండ్యాల నారాయణమ్మ నగరపాలక బాలికోన్నత పాఠశాల ,సంతపేటలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల, రంగనాయకుల పేటలోని పిఎంఆర్ నగరపాలక ఉన్నత పాటశాల,జాకీర్ హుస్సేన్ నగర్ లోని నగరపాలక ఉన్నత పాఠశాల, శెట్టిగుంటలోని యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగరపాలక ఉన్నత పాఠశాల ,నవాపేటలోని బీవీఎస్ నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు..? అదనపు గదుల నిర్మాణం కొరత ఎంత ఉంది.? అలాగే ఫ్లోరింగ్ ఏర్పాటు మరియు మౌలి వసతుల కోసం ఏర్పాటుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బివిఎస్ బాలికలు ఉన్నత పాఠశాల తనిఖీ చేసి మీడియాతో మాట్లాడారు. ఎన్‌సీసీ గ్రూప్ సహకారంతో వి ఆర్ పాఠశాలను అదునీకరించామని అందులో ఎక్కువ శాతం అడ్మిషన్ పొందిన వాళ్ళు నిరుపేదలు పేద కుటుంబాలకు చెందిన వారేన్నారు. ఎక్కువగా సర్వేపల్లి కాలువ కట్ట, పెన్నాకట్ట, జాఫర్ కట్టమీద వారు మరియు కుసుం



హరిజన వాడికి చెందిన వాళ్ళు ఉన్నారని వివరించారు. రాబోయే జూన్ నాటికి నగరంలోని 13 పాఠశాలలను పీ4 విధానంలో ఆధునికరించి అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై పలువురు ఎన్నారైలు మరియు వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. నుడాచైర్మన్ శ్రీనివాసులు రెడ్డి శ్రీమతి కూడా ఒక స్కూలు దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు. పీ4 విధానం బలవంతమైన చర్య కాదని ఎవరైనాను స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని వెల్లడించారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు 165 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉన్న బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.. రాష్ట్రంలో పేద విద్యార్థులు సమాలుగా 15 లక్షల మంది వరకు ఉన్నారని రానున్న 4 సంవత్సరాలలో వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్లు ,డివిజన్ ఇంచార్జిలు ,టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

# సామాజిక బాధ్యతగా వైద్యులు రోగులకు సేవలు అందించాలి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- దివంగత నేతనందమూరి తారక రామారావు టెక్కలిలో ఆసుపత్రిని నెలకొల్పారు
- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాల్సిందే
- అన్ని వార్డులు తిరిగి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసిన మంత్రి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా స్పష్టమైన మార్పు రావాలి
- ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంతి రోగులు వస్తున్నారు...రికార్డులో ఉన్న వివరాలు పరిశీలించిన మంత్రి
- ఉదయం 8.30 గంటలకు ఆసుపత్రికి చేరుకున్న మంత్రి
- ఆసుపత్రికి వచ్చిన రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

టెక్కలి(ఎల్లో సింగం ప్రతినిధి): వైద్యులు సామాజిక బాధ్యతగా విధులు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం 8.30 గంటలకు టెక్కలి కేంద్రంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి వర్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలనను స్వయంగా పరిశీలించారు. హాజరు పట్టికలో సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి విభాగం, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్, ఎముకల విభాగంతో పాటు అన్ని వార్డులను స్వయంగా పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని విభాగాల్లోని ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణను నిశితంగా గమనించారు. వైద్యుల పనితీరులో స్పష్టమైన మార్పు రావాలని అన్నారు. అనంతరం వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బందితో ఆసుపత్రిలోని సమీవేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లు, లైట్లు, జనరేటర్ వినియోగంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల పట్ల ఆప్యాయత, మానవత్వంతో మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలని ఆసుపత్రి సూపర్నెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రిని ఆకస్మాత్తుగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. మెరుగైన వైద్యంతోపాటు ఆసుపత్రి పరిసరాలు పరిశ్రమంగా ఉండేటట్లు, పారిశుద్ధ్య నిర్వహణ జరిగే విధంగా ప్రతినిత్యం ఉదయం పర్యవేక్షణ చేపట్టాలని ఆసుపత్రి సూపరిండెంట్ సూర్యా రావు ను ఆదేశించారు. అలాగే రోగుల పడక బెడ్ షీట్లు, మరుగుదొడ్లు, ఆసుపత్రి నిర్వహణ అంశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆర్డీఓ ఎం.కృష్ణ మూర్తి ని సూచించారు. ప్రతీ రోజు చాలామంది రోగులు సుదూర ప్రాంతాల నుండి నమ్మకం, విశ్వాసంతో ఆసుపత్రికి వస్తున్నారని అటువంటి వారిపై వైద్యులు ఆప్యాయతతో కూడిన వైద్యాన్ని అందించాలని అన్నారు. స్టాఫ్ నర్స్ ల సిబ్బంది కొరత ఉందన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి స్టాఫ్ నర్సుల నియామకానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ధోబీ లు పడకల మీద బెడ్ షీట్లను ప్రతిరోజు మార్చే విధంగా వాషింగ్ మిషన్లను ఏర్పాటుకు అవసరమైన అంచనా విలువను నివేదికగా అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలనను పాటించి ఉదయం తొమ్మిది గంటలకు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి ఆసుపత్రి వద్ద నిత్యం భద్రత కల్పించే విధంగా ఔట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో బయో మెడికల్ ట్రీట్మెంట్ ప్లాంట్, మార్చురీ భవన నిర్మాణాలను వచ్చే నెల 15 న వినియోగానికి సిద్ధం చేయాలని ఏపీఎంఐడిసి ఇంజనీరింగ్ అధికారి వెంకటేష్ ను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంతంలోని స్థలాన్ని సుందరంగా చదున చేసే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ఎమ్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారి సత్య ప్రభాకర్ ఆదేశించారు. ఆసుపత్రి లో రోగులకు వైద్య చికిత్స అందించేందుకు అవసరమైన సౌకర్యాలను, అత్యవసర





పరిస్థితుల్లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తానని మంత్రి తెలిపారు. ఆస్పత్రి ప్రధాన రహదారి కి ఇరువైపులా విద్యుత్ దీపాలు, మొక్కలు నాటి ఆహ్లాద వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా, లక్ష్మణ రావు, డా, మహరాజ్, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

**అవసరమైన సిబ్బందిని నియమిస్తాం**

ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందిని నియమించడం జరుగుతందని అన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది ఎంత మంది ఉన్నారు, అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఎన్నిఇబ్బందులు వచ్చివ వాటని అధిగమించి ముందుకు వెల్లడం జరిగిందని అన్నారు. ఆక్సజన్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేశామని వాటిని కూడా కొంతమంది అడ్డతగిలారని అన్నారు.ఎన్నిఇబ్బందులు వచ్చివ వాటని అధిగమించి ముందుకు వెల్లడం జరిగిందని అన్నారు. ఆక్సజన్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేశామని వాటిని కూడా కొంతమంది అడ్డతగిలారని అన్నారు.

**దివంగత నేత నందమూరి తారక రామారావు టెక్కలిలో ఆసుపత్రిని నెలకొల్పారు**

దివంగత నేత నందమూరి తారకరామారావు గారి హయాంలో టెక్కలిలో ఆసుపత్రిని నెలకొల్పారని గుర్తు చేశారు. పాలకొండకు తీసుకు వెళ్లేందుకు కొంతమంది ప్రయత్నాలు చేశారని, కానీ టెక్కలిలో జిల్లా ఆసుపత్రిఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. దీనితో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రోగులకు వైద్యం అందించడం జరుతుందని అన్నారు. 100 పడకల ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రి చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. వైద్య రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

**బీసీ వసతి గృహాల అధికారులతో సమావేశం**

బీసీ వసతి గృహాల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు, వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

రంపచోడవరం ఆగస్టు 10 (ఎల్లో సింగం ప్రతినిధి): రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఎలాంటి జాప్యం చోటు చేసుకున్నా సహించేది లేదని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. శిరీష దేవి విజయ్ భాస్కర్ అన్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రిని సోమవారం ఆమె ఆకస్మికంగా పర్యావేక్షించారు. ఆసుపత్రి లో వైద్యులు అందుబాటులో లేక పోవటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు పై అలాగే ఆసుపత్రి లో అందిస్తున్న ఆహార నాణ్యతపై నేరుగా రోగులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తనకు తెలియ జేయాలని సూచించారు.సక్రమంగా వైద్యులు అందుబాటులో ఉంటున్నారా లేదా అనే వివరాలు అడిగి అసహనం వ్యక్తం చేశారు. రోగులు ఉన్న ప్రతీ వార్డు తిరిగి వారితో వారి ఆరోగ్య సమస్య



లు అడిగి తెలుసు కున్నారు. అనంతరం వైద్యులు మరియు సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి ఆసుపత్రి లో అందుతున్న సేవలు, మందులు అన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని అడిగి పలు సూచనలు చేశారు. వైద్యులు లేకుండానే కొన్ని సందర్భాలులో సిబ్బంది వైద్యం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది అని అలా చేయకుండా వైద్యులు తోనే చేయించాలని సూచించారు. వైద్యులు కూడా అన్ని సందర్భాల్లో అందుబాటులో ఉండాలని తెలియ జేశారు. ప్రతీ చిన్న చిన్న వ్యాధులకు కూడా రిఫర్ చేయటం మంచిది కాదని హెచ్చరించారు. కార్యక్రమం లో వైద్యులు ప్రసన్న, అనూష, అలాగే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు పత్ర ద్రావణం తయారీ....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి.... సామూహికంగా పలు పత్ర ద్రావణం తయారీని బొబ్బిలి మండలంలోని పారాది గ్రామంలో మం డల వ్యవసాయ శాఖ ఏడీ ఎం శ్యామ్ సుందర్ రావు ఆధ్వర్యంలో సోమవారం పలుపత్ర ద్రావణాన్ని సామూహి కంగా తయారు చేశారు. పలు పత్ర ద్రావణం ఉపయోగాలను రైతుల కు అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీ ఎం శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ ఇంతకు ముందు వాడిన రైతుల పలు పత్ర ద్రావ ణం వాడడం వలన పురుగుల మందులు, ఎరువులు తగ్గించుకొ వడం వల్ల మంచి ఆహా రం తీసుకోవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రైతులు, ప్రకృ తి వ్యవసాయ ప్రతినిధి లు ఉరిటి శంకరరావు, సత్యనారాయణ,వెంక టరమణ పాల్గొన్నారు..

# కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదు...

## ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం శిరీష దేవి విజయ్ భాస్కర్..

**రంపచోడవరం ఆగస్టు 10(ఎల్లో సింగం ప్రతినిధి)** :ప్రభుత్వఅధికారులు విధుల్లో నిర్లక్ష్యం, పక్షపాతం చూపితే సహించేది లేదని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం శిరీష దేవి విజయ్ భాస్కర్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యలయంలో సోమవారం ఆమె మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పారదర్శకంగా వ్యవహారించాలని లేకపోతే చూస్తూ ఊరుకోమని హితవు పలికారు. అడ్డతీగల మండలం పరిధిలో ఎన్ని రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని గిరిజన సంక్షేమ శాఖ %ూజు% నాగరాజుని అడగ్గా దుచ్చర్తి, మట్లపాడు, చాపరాతి పాలెం, వీరవరం తదితరచోట్ల మెటల్ వేసి వదిలేసినట్లు తెలిపారు. ఆయా గుత్తే దార్లు కూడా అడ్డతీగల మండలానికి చెందిన వారని తెలపగా వెంటనే ఆయా పనులు వారితో పూర్తి చేయాలని లేకపోతే క్రిమినల్ చర్యలు చేపట్టాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా %జీజీవీ% జల్ జీవన్ మిషన్ పనులపై %వీూణూ ఖ=% విజయ, %ూజు% లను అడగ్గా సరైన సమాధానం రాకపోవటంతో ఆయా దస్త్రాలు తమ కార్యాలయానికి తీసుకు రావాలని సూచించారు. అలాగే గొందోలు, రాజంపాలెం గ్రామాల్లో కొన్ని అవకతవకలు జరిగాయని ఆయా నిధులు కూడా ఒక ప్రజా ప్రతినిధి ఖాతాలో పడ్డాయాని చెప్పటంతో వెంటనే విచారణ చేసి సత్వర న్యాయం చేయాలని %వీూణూ% విజయను ఆదేశించారు. మండలంలో ఎన్ని క్వారీ లు ఉన్నాయి ఎన్ని పని చేస్తున్నాయి. వాటికీ చెందిన అనుమతులు వివరాలు తహసీల్దార్ దొరకయ్యని అడగ్గా నేను కొత్తగా వచ్చినట్లు తెలపగా పూర్తి వివరాలుతో కలవాలని సూచించారు.గృహ నిర్మాణశాఖ %ూజు% ని మండలం వ్యాప్తంగా ఎన్ని గృహాలు మంజూరు అయినాయి ఎన్ని పూర్తి అయినాయి ఇంకా ఎన్ని పూర్తి చేయాలి బిల్లులు పూర్తి చేస్తున్నారా లేదా అని అడిగి గృహాలు లబ్ధిదారులు తోనే నిర్మాణాలు చేయాలని అలా కాకపోతే మా కూటమి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని బయట వారికి కాంట్రాక్టు ఇస్తే సహించేది లేదన్నారు. మండలం విద్యా శాఖ ద్వారా నాడు నేడు పనులు విషయం పై ఆరా తీసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా రికార్డులు తో హాజరు కావాలని సూచించారు. చాలా పాఠశాలల్లో నిధులు తీసుకున్నారు గానీ పనులు అవటం లేదని తమ దృష్టికి వచ్చిందని దానిని సరి చేసుకోవాల్సినబాధ్యత విద్యాశాఖధికారులు పై ఉందని సూచించారు. అలాగే ప్రతీ శాఖ అధికారులు తో మాట్లాడి సక్రమంగా విధులు నిర్వర్తించాలని లేని పక్షం లో చర్యలు తప్పవని తెలిపారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మంచిగా ఉండాలని కూటమి నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ దొరకయ్య, %వీూణూ% విజయ, విద్యాశాఖాధికారులు పి శ్రీనివాస రావు, కె రమేష్, వ్యవసాయసిబ్బంది మౌనిక, వైద్యులు దేవి ప్రియాంక, శివ ప్రసాద్ రెడ్డి, %జణూూ% పి క్రాంతి కుమారి, ఇంచార్జీ %ూూవీ% కుమార్ రాజా,పంచాయతీ రాజ్ %ూజు% తరుణ్, %=ఔ ూజు% శివ రామ్ చందు, గృహ నిర్మాణశాఖ %ూజు% రాజశేఖర్, విద్యుత్తు శాఖ %ూజు% సుదర్శన్, గిరిజన సంక్షేమశాఖ %ూజు%నాగరాజు,తదితరుశాఖలఅధికారులు కూటమి నాయకులు క్లస్టర్ ఇంచార్జి గుంజిగెడ్డ గంగరాజు,మాజీ అధ్యక్షులు జర్తా వెంకట రమణ రెడ్డి, బాలయోగి, సాగర్, మాణిక్యాలరావు, శ్రీనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.





# ఏజెన్సీలో మహిళా ఉద్యోగిని  కిడ్నాప్ కేసులో నిందితులు అరెస్ట్...

## డి.ఎస్.పి సాయి ప్రశాంత్ వెల్లడి

**రంపచోడవరం ఆగస్టు 10(ఎల్లో సింగం ప్రతినిధి):** ఏజెన్సీ ప్రాంతంలో ఈ నెల 7వ తేదీన కిడ్నాప్ గురైన సచివాలయం ఉద్యోగిని సౌమ్య కేసును పోలీసులు వేగవంతమైన పోలీసు గాలింపు చర్యలతో చేదించి, అపహరణకు గురైన బాధితురాలిని సురక్షితంగా రక్షించారు. రంపచోడవరం డిఎస్పీ జి సాయి ప్రశాంత్ ఆదివారం రాత్రి విలేకరుల సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలు తెలియపరిచారు. 07-08-2025 ఉదయం 10:34 గంటలకు, దేవీపట్నం మండలం, శరభవరం గ్రామ సచివాలయం వద్ద, ప్రధాన ముద్దాయి కశింకోట అనిల్ కుమార్ (ఎ1) అతని నలుగురు సహచరులు గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సోయం శ్రీ సౌమ్యను, ఆమె ఇష్టానికి విరుద్ధంగా వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో, ఇన్నోవా కారు (%ూూ 31 ుజీ% 1462) లో అపహరించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసులు వెంటనే అపహరణ ప్రోటోకాల్ ను అమలు చేసి, ముఖ్యమైన మార్గాలను మూసివేసి, చెక్ పోస్టులకు అలర్ట్ ఇవ్వడం, సమీప జిల్లాలకు సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టారు. జిపిఎస్ ట్రాకింగ్, సీసీ టీవీ విశ్లేషణ ద్వారా, మల్లిసాల ఆలయం వద్ద వాహనం మార్పు సహా, నిందితుల కదలికలను గుర్తించారు. తక్షణ సమాచార సేకరణ, సిడిఆర్ విశ్లేషణ ద్వారా ఇద్దరు స్థానిక సహకారులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే నిందితులు నిర్వహించిన ఆర్థిక లావాదేవీలను కచ్చితంగా అన్వేషించడం, ఇతర సాంకేతిక ఆధారాలు సేకరించడం ద్వారా, వారి దాచుకున్న ప్రదేశాలను గుర్తించగలిగారు. క్రిందిస్థాయిలో నిరంతర ఆపరేషన్లు, విశాఖపట్నం, రాజమండ్రి పోలీసులతో సమన్వయం కలిగి, వారి ఉన్న ప్రదేశాలను ఖరారు చేశారు. కాగా 10-08-2025 మధ్యాహ్నం 2:00 గంటలకు, ప్రత్యేక పోలీసు బృందం వై. రామవరం మండలం గుర్తేడు వద్ద నిందితుడు కసింకోట అనిల్ కుమార్ తో సహా మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని, బాధితురాలిని సురక్షితంగా రక్షించారు. అరెస్టు అయిన ప్రధాన ముద్దాయిలు: కశింకోట అనిల్ కుమార్, వయస్సు 32 సంవత్సరాలు, వేటుకూరు గ్రామం, మారేడుమిల్లి మండలం. ఉమామహేష్, వయస్సు 24 సంవత్సరాలు, రామవరం గ్రామం,జగ్గంపేట మండలం. రాగోలు దుర్గా విగ్నేష్, 21 సంవత్సరాలు, మండపేట గ్రామం ఉన్నారని తెలిపారు. కాగాబాధితురాలు సమా చారం తెలియజేస్తూ అపహరణకు సహకరించిన ముద్దాయిలు నర్సాపురం గ్రామ శివారు లో అరెస్ట్ చేసారు. వారిలో మాడే మణి మోహన్ దొర, 26 సంవత్సరాలు, పోతవరం గ్రామం, దేవీపట్నం మండలం 5. %ూ%7 . పూసం పవన్ కుమార్, 33 సంవత్సరాలు, పోతవరం గ్రామం, దేవీపట్నం మండలం ఉన్నారు. అనంతరం ఎ6 మరియు ఎ7ను అరెస్టు చేశారు. ఇంకా ఎ4 మరియు ఎ5 ఇంకా పరారీలో ఉన్నారని తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో, ఎ1కు కసింకోట అనిల్ కుమార్ కు పలు ఎన్ డి పి ఎస్  కేసులు సహా క్రిమినల్ చరిత్ర ఉన్నట్టు, మరియు అతను అలవాటు నేరస్థుడని తేలిందన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పోలీసుల ప్రధాన లక్ష్యమని, బాధితురాలు ఈ ఘటనలో తనపై ఎటువంటి పెద్ద లైంగికదాడిజరగలేదనిధృవీకరించింద న్నారు. మిగి లిన నిందితులను త్వరితగతిన పట్టుకుని, న్యాయం త్వరగాచేయడానికి దర్యాప్తు కొనసాగుతోందని డిఎస్పీ సాయి ప్రశాంత్ వెల్లడించారు. అల్లూరి జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, బాధితురాలి సురక్షిత రక్షణలో వేగంగా, సమన్వయంతో పనిచేసిన రంపచోడవరం డి.ఎస్.పి వారి బృందాన్ని అభినందించారు. ఈ కేసు మహిళల భద్రత కోసం ఆధునిక సాంకేతికత, సమన్వయం, కట్టుదిట్టమైన కట్టుబాట్లతో పనిచేస్తున్న ఏపి పోలీసులు కృషి చేశారన్నారు. మహిళను కిడ్నాప్ చేసినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో దృశ్యాలు ఈ కేసుకు సంబంధించినవి కావని డిఎస్పి తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో రంపచోడవరం సిఐ సన్యాసినాయుడు అడ్డతీగల సిఐ నరసింహమూర్తి గంగవరం ఎస్సై వెంకటేష్ దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# చల్లపల్లి మండలంలో  సుపరిపాలనలో తొలి అడుగు


**మేక వారి పాలెం :ఆగస్టు: 11 : ఎల్లో సింగం న్యూస్** చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం మెకావారిపాలెం 57వ బూత్ నందు నిర్వహించడం జరిగినది. ఈ టిడిపి ప్రతినిధులు ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగినది. తల్లికి వందనం , దీపం పథకం , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు , రైతు సంక్షేమం ఇంకా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాల గురించి ప్రజలు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షుడు మేక వెంకటేశ్వరరావు , %ూజూ% బ్యాంక్ చైర్మన్ గుత్తికొండ వంశి , యూనిట్ ఇంచార్జ్ పరుచూరి రమణ, బూత్ ఇంచార్జ్ మురాల సురేష్ , వీర్ల మధు, టిడిపి నేతలు రాజులపాటి సురేష్, కనుమ నూరి వెంకటేశ్వ రరావు, మేకశ్రీధర్ , రాజు లపాటి సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు



# కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉంది

**- రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**- చల్లపల్లిలో కేడీసీసీ బ్యాంక్ స్వంత భవనం ప్రారంభిం చిన మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నెట్టెం రఘురాం**






చల్లపల్లి: ఆగస్టు: 11 : ఎల్లో సింగం న్యూస్

కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం చల్లపల్లి బైపాస్ రోడ్డులో అశోక్ నగర్ వద్ద రూ.కోటి 58 లక్షలతో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ స్వంత భవనం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిధులుగా మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ విచ్చేసి నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ హయాంలో రైతులు లేని సంఘాలు, రైతులు కాని వారితో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అసలైన రైతులతో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోందన్నారు. ఎరువులు అవసరానికి మించి వినియోగించవద్దని సూచించారు. కేంద్రం నుంచి సరఫరా తక్కువగా ఉన్నా రైతుల అవసరాలకు సరిపడా సమకూర్చుతున్నామని తెలిపారు. వరి, మామిడి, మిర్చి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంటే, వైసీపీ డ్రామా రాజకీయం చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సమయంలోనే సహకార ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ, సహకార వ్యవస్థ ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి, తద్వారా దేశాభివృద్ధి సాధించాలని మహాత్మా గాంధీ నిర్దేశించిన స్వాతంత్ర ఉద్యమ లక్ష్యం అన్నారు. మహాత్ముని లక్ష్యసాధనకు అనుగుణంగా ఎంతోమంది కృషి చేసి సహకార వ్యవస్థకు ఆద్యులు పూజ్యులు అయ్యారన్నారు. దేశంలో సహకార వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, కృష్ణ జిల్లాలో భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్రాబ్యాంక్, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్, ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపించి మూడు సంస్థలను ఉజ్వల స్థితికి తీసుకెళ్లి, వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఆయన స్థాపించిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నేడు దేశంలో సహకార రంగంలో 3-5 స్థానాల్లో ఉందన్నారు. ఇంతటి మహోన్నత వ్యవస్థను కాపాడగల సమర్ధత మహోన్నత వ్యక్తి నెట్టెం రఘురాంకే సాధ్యం అని గుర్తించి కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తాజాగా నియమితులు అయిన సొసైటీ అధ్యక్షులు అప్రమత్తంగా రైతులకు సేవ చేయాలని, సొసైటీల స్థితిని మరింతగా మెరుగు పర్చాలని కోరారు. రాబోయే సహకార సంఘ ఎన్నికల్లో గెలుపు సాధించే స్థాయిలో రైతులకు చేరువై సేవ చేయాలని పిలుపునిచ్చారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకును దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. కేడీసీసీ కేడీసీసీ బ్యాంకును దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. కేడీసీసీ బ్యాంక్ స్థాపించిన నాటి నుంచి నేటివరకు లాభాలబాటలోనే ఉందన్నారు. కేడీసీసీ బ్యాంకును మరింతగా అభివృద్ధి చేసి రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు రైతు నేస్తం, దీర్ఘ కాలిక రుణాలు రూ.1,54,77,000లు మంజూరు చెక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య), ఆప్కాబ్ జనరల్ మేనేజర్ పీఎస్ మణి, కేడీసీసీ బ్యాంకు సీఈఓ ఏ.శ్యాం మనోహర్, ఎంపీపీ కోట విజయ రాధిక, ఏజీఎం బొడ్డు గణేష్ కుమార్, కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ చీఫ్ మేనేజర్ యలవర్తి నగరాజ కుమారి, బ్రాంచ్ మేనేజర్ నందూరి సత్యనారాయణ, సూపర్ వైజర్ కొల్లూరి వినయ్ కుమార్, సహకార శాఖ మండల మానిటరింగ్ అధికారి గౌస్, మోపిదేవి, అవనిగడ్డ, ఘంటసాల, మొవ్వ కేడీసీసీ బ్యాంక్ బీఎంలు సయ్యద్ సల్మా సుల్తానా, పీ.ప్రశాంతి, సూదాని శిరీష, సుధీర్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సొసైటీ నామినేటెడ్ చైర్మన్లు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), పరుచూరి వెంకటేశ్వరరావు, గుత్తికొండ వంశీకృష్ణ, మల్లుపెద్ది దుర్గా మహేష్, బొందలపాటి వీరబాబు, పెద్దిబోయిన హరనాథ్, తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, యర్రంశెట్టి సుబ్బారావు, సీఈఓలు తోట కృష్ణారావు, చంద్ర రవికుమార్, ఎస్.ఎస్.చక్రపాణి, కోరుకొండ శ్రీనివాసరావు, కంఠంనేని నాగేశ్వరరావు, వెంకటేష్ బాబు, లంకపల్లి రమేష్, నాగమణి, పామర్తి సోమేశ్వరరావు, నాయకులు మోర్ల శివ, అడపా రవి, అడపా రాంబాబు, రైతులు, కేడీసీసీబీ సిబ్బంది, సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ప్రయాణం పేరుతో..

## ప్రైవేట్ బస్సు ఓనర్లకు నష్టం కలిగించకండి!

## గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్కు సిఐటియు వినతి!!



తిరుపతి ఆగస్టు 11/ఎల్లో సింగం

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన నేపథ్యంలో తిరుపతిలో ఉన్న ప్రైవేట్ టౌన్ సర్వీస్ బస్సు ఓనర్లకు నష్టం జరగకుండా చూడాలని కోరుతూ నేడు తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్ కు సిఐటియు ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సు ఓనర్లతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రైవేటు బస్సులకు నష్టం కలగకుండా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలన్నారు. ప్రవేట్ బస్సుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ టాక్స్ ల ద్వారా ఆదాయం సమకూర్తుందని అన్నారు. ప్రైవేట్ బస్సులకు నష్టం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం దేనని పేర్కొన్నారు. 1960 సంవత్సరం నుండి తిరుపతి, తిరుచానూరు, శ్రీనివాస మంగాపురం, అలిపిరి ప్రాంతాలకు టౌన్ సర్వీస్ బస్సులు నడుస్తున్నవని అన్నారు. టౌన్ సర్వీస్ బస్సులు ప్రజలకు, భక్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. టౌన్ సర్వీస్ బస్సులు ప్రజలకు, భక్తులకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో నడుస్తున్న టౌన్ సర్వీస్ బస్సులు వల్ల వందల కుటుంబాలు బ్రతుకుతున్నాయని అన్నారు. టౌన్ సర్వీస్ బస్సుల నిర్వహణకు ఇబ్బందు లేకుండా, నష్టం కలగకుండా ప్రభుత్వ తగు చర్యలు తీసుకోవాలని టి. సుబ్రమణ్యం ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో శేషయ్య, శివ ప్రసాద్, వరదారెడ్డి, చంగల్ రాయులు, చిన్నదొర పాల్గొన్నారు టి సుబ్రహ్మణ్యం సిఐటియు నగర అధ్యక్షులు

## తిరుపతి రూరల్ మండలం తనపల్లి సర్కిల్ నుండి శ్రీనివాసపురం పంచాయితీ రహదారిలో నిలిచిన వర్షపు నీరు

తిరుపతి ఆగస్టు 11/ఎల్లో సింగం

వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.
ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన స్థానిక నాయకులు. తక్షణమే స్పందించి మండల స్థాయి అధికారులతో కలిసి తనపల్లి సర్కిల్ కు చేరుకున్న ఎమ్మెల్యే. తక్షణమే వర్షపు నీరు నిలవకుండా ప్రత్యాన్యయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన తెలిపిన ఎమ్మెల్యే ప్రయాణికులకు, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని పోలీసులకు తెలిపిన ఎమ్మెల్యే
ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణ

## డీఎస్పీ అబ్దుల్. రెహమాన్



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 11( ఎల్లో సింగం ప్రతినిధి :

ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, దాని దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో గ్రూపులుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరిగే అవకాశం ఉండదని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ నాలా ఏరియాకు చెందిన సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని,సింగరేణి ఉద్యోగిని వాకపల్లి వెంకటరమణ ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చేధించినట్లు తెలిపారు. సోమవారం టూ టౌన్ పరిధిలోని 4 ఇంక్లైన్ ప్రభుత్వ ఐటీఐ వద్ద టు టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం చెందిన నారసాని రమేశ్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మేదర బస్తి గొల్లగూడెం చెందిన ఓర్సు కుమార్, ఇరువురు మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా వస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకుని సోదా చేయగా బంగారు వస్తువులు, నగదు కలిగి ఉండడంతో వారిని ప్రశ్నించడంతో ఈ నెల 4వ తేదీన రుద్రంపూర్ కు చెందిన రమణ ఇంటిలో దొంగతనం చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 22 తులాల బంగారం, 268 గ్రాముల వెండి, రూ.2,78,000 నగదును రికవరీ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు..

# చంద్రగిరిలో కోటి రూపాయలతో “అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్” ప్రారంభం...

- రాయలసీమ జోన్‌లోని రైతులకు అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ సేవలు అందిస్తుంది
- రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
- ముఖ్యమంత్రికి, వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే
- గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది, కూటమి ప్రభుత్వం రైతులు, వ్యవసాయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది,ఎమ్మెల్యే



చంద్రగిరి, ఆగస్టు 11 ఎల్లో సింగం

రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రతిష్టాత్మకమైన ‘అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్’ ను రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 1 కోటి 4 లక్షల 64 వేల నిధులతో మంజూరు చేసింది. ఈ కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కోడింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమ జోన్ మొత్తానికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు కోడింగ్ విధానాన్ని తొలిసారిగా చంద్రగిరిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.తొలిసారిగా చంద్రగిరిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రైతుల పట్ల ఉన్న దూరదృష్టి కారణంగానే రాయలసీమ జోన్‌కు ఈ కేంద్రాన్ని చంద్రగిరిలో ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నాని తెలిపారు. గత ఐదేళ్లలో రైతాంగాన్ని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అగ్రికల్చర్ రీజినల్ కోడింగ్ సెంటర్ (%=జజ%) అనేది వ్యవసాయ రంగానికి సంబంధించిన సమాచారాన్ని, డేటాను సేకరించి, విశ్లేషించి, నిల్వ చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రాంతీయ కేంద్రం.ఈ కేంద్రం ద్వారా పంటల వివరాలు, దిగుబడి అంచనాలు, వాతావరణ సమాచారం, నేల ఆరోగ్య స్థితి వంటి కీలకమైన డేటాను సేకరిస్తారు. అలాగే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, విత్తనాలు, ఎరువుల పంపిణీ వంటి కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. సహాయం అందించడంలో కూడా ఈ కేంద్రం కీలక పాత్ర పంట నష్టాల అంచనా వేయడంలో, రైతులకు సాంకేతిక పోషిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో రాయలసీమలోని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సేవలు మరియు మార్కెట్ సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం లభిస్తుంది. ఈ కేంద్రం ఏర్పాటుతో చంద్రగిరి నియోజకవర్గం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన కేంద్రంగా మారనుంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోకవరం మండలాన్ని యధాతధంగా కొనసాగించాలి

- రాజమహేంద్రవరం శ్రేయస్కరం కాకినాడ బహుదూరం... బహుభారం భారం...
- మండల పెద్దలారా... మేధావులు లారా స్పందించండి...
- జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ పిలుపు...



దేవిపట్నం ఆగస్టు 11(ఎల్లో సింగం ప్రతినిధి)

:కొత్త జిల్లాల ఏర్పాటులో గోకవరం మండలాన్ని రాజమహేంద్రవరం గా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో కొనసాగించడమే శ్రేయస్కరమని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ కోరారు. సోమవారం గోకవరంలో రామకృష్ణ ఒక మీడియకి విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు కొత్త జిల్లాల ప్రతిపాదన తీసుకురావడం ఈ నెల చివరికి ఒక కొలిక్కి రావాలని కూడా ఆదేశాలు ఇచ్చినట్టు వివిధ పత్రికలో వస్తున్న వార్తల దృష్టిలో పెట్టుకుని గోకవరం మండలం జగ్గంపేట నియోజకవర్గం కేంద్రంగా కాకినాడ జిల్లాలో చూపిస్తున్నారని దీనిపై మండలం లో ఉన్న వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు మేధావులు వివిధ సామాజిక వర్గాలకు చెందిన విద్యా ఉద్యోగ ఉపాధ్యాయ వ్యాపార కార్మిక కర్షక సంఘాల నాయకులు అప్రమత్తమై గోకవరం మండలం తూర్పుగోదావరి జిల్లాలో ఉండడం ఎంత శ్రేయస్కరం కాకినాడ జిల్లాలో ఉండడం ఎంత నష్టం అనేది దృష్టిలో పెట్టుకొని మీ స్థాయిల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. రాజమహేంద్రవరం లోనే కొనసాగించే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా ఎవరికి వారే కార్యాచరణ రూపొందించుకుని మన రాజమహేంద్రవరం మండలం లోనే ఉండేలా కృషి చేయాలని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గతంలో ఇదే పరిస్థితి నెలకొనడంతో అందరూ ఒక జేఏసీగా ఏర్పడి వివిధ మాధ్యమాల ద్వారా రాజకీయ పార్టీలు నాయకులు సపోర్టుతో ప్రతి ఒక్కరు కృషి చేయడం జరిగిందని తద్వారా మన మండలాన్ని కాపాడుకోవడం జరిగిందని కానీ ఇప్పుడు మళ్లీ ఇంకొకసారి అలాంటి ఇబ్బంది వస్తుంది అని పత్రికలో రావడంతో మెలకువగా ఉండి మన గోకవరం యొక్క భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన కోరారు.

## గండికోట గ్రామస్తులు సబ్ కలెక్టర్ ని కలిసి పోలవరం ప్రాజెక్టు సమస్యలపై వినతి పత్రం అందజేశారు



దేవిపట్నం ఆగస్టు 10 (ఎల్లో సింగం ప్రతినిధి):

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన నిర్వాసితుల కష్టాలు మాత్రం తీరని పరిస్థితి. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం గండికోట గ్రామస్తులు పోలవరం ప్రాజెక్టు వల్ల చాలా నష్టపోయామని తెలిపారు. గ్రామంలో పూర్వం నుండి నివసిస్తూ అన్ని ఆధారాలు ఉన్న కొంతమందికి ఇళ్ళు నిర్మించలేదని, ఆర్%ఆ%ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, మరి కొంతమందికి పద్దెనిమిది సంవత్సరాల ప్యాకేజీకి అనర్హులుగా పరిగణించి రావలసిన ప్యాకేజీ ఇవ్వలేదని, తమ ఇళ్ళకు సంబంధించి ఒరిజినల్ పట్టాలు మంజురుచేయాలనే సమస్యలపై సోమవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ ను కలిసి తమ సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వటం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ప్రభుత్వాలు మారినా నిర్వాసితుల తలరాతలు మారవని, చెప్పులు అరిగేలా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉండాల్సి వస్తుందని గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా మా సమస్యలపై ప్రభుత్వం స్పందించి మాకు రావలసిన నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నామని గ్రామస్తులు తెలిపారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్ కు 39 వినతులు



సీతంపేట ఆగస్ట్ 11( ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఎఅసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జి. చిన్నబాబుఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలనుసమర్పించారు. మొత్తం 39 మంది వినతిపత్రాలను సమర్పించారు. భామినిమండలం యాతంగూడ గ్రామానికి చెందినబి.నాగేశ్వరరావు తమ గ్రామానికి సామాజికభవనం మంజూరు చేయాలని వినతిపత్రంసమర్పించారు. కోసెంగూడ కాలనీకిచెందిన ఆరిక విజయ కుట్టుమిషన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.మెలియాపుట్టి మండలం సవర పోలూరుగ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ గ్రామానికి మినీ విద్యుత్ ట్రాన్స్ పార్మర్ మంజూరుచేయాలని వినతి పత్రం సమర్పించారు.జన్నిగూడ గ్రామానికి చెందిన సవరబెనర్జీరావు భాషా వాలంటీర్ ఉద్యోగంఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు.పాతపట్నం మండలం మాలి పేటగ్రామానికి చెందిన మహాలక్ష్మి తల్లికివందనం పథకం మంజూరు చేయాలనివినతి పత్రం సమర్పించారు. సీతంపేటమండలం నాగులుగూడ గ్రామానికి చెందిననిమ్మక సింహాచలం ఆటో లోన్ మంజూరుమండగ్రామానికి చెందిన సుజాత 1బి అడంగల్ మం జూరు చేయాలనివినతి పత్రం సమర్పించారు.మమకొండ చెందిననిమ్మల లలిత హౌసింగ్ బిల్లు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. భామిని మండలం కీసర గ్రామా నికిచెందిన వట్టి చామంతిమహిళా సం ఘం ద్వారాతమకు మం జూరైన లోన్డబ్బులను తమకు ఇవ్వకుండా ఈవో అనేఉద్యోగి అక్రమంగా తమ డబ్బులు తీసుకున్నారని ఆయనపై చర్య తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. బంబడుగూడగ్రామానికి చెందిన సవర ముఖలింగంకంప్యూటర్ తూనిక యంత్రం మంజూరుచేయాలని వినతి పత్రం సమ ర్పించారు.మందస మండలం గంద్రుగం గ్రామానికిచెందిన సవర లక్ష్మిదేవి మినీ అంగన్వాడికేంద్రం మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. సొంబురు నాయుడుగూడగ్రామానికి చెందిన సవర పేజమ్మ తమగ్రామానికి చెందిన 11 మందికి ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రంసమర్పించారు. కొండాడ గ్రామానికి చెందినసవర బాపయ్య వికలాంగుల పింఛనుమంజూరు చేయాలనివినతి పత్రంసమర్పించారు. పి.పి ఈతమానుగూడగ్రామానికి చెందిన సవర కృష్ణారావుఅన్నదాత సుఖీభవ పథకం మంజూరుచేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఈ ఈ కుమార్, డిప్యూటీడీఈవో రామ్మోహన్రావు, ఉపాధి హామీమఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపిడిసన్యాసిరావు, పీహెచ్ గణేష్, ఏఎంవోకోటిబాబు, ఇతర అధికారులు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ



ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కోట జంక్షన్ నుండి గంటస్తంభం జంక్షన్ వరకు నిర్వహించిన “హర్ ఘర్ తిరంగా” ర్యాలీలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ మరియు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో తూర్పు కాపు రాష్ట్ర చైర్ పర్సన్ పాలవలస యశస్వి మరియు కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# దేశ ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ కూటమి ఎంపీల బృందం

## నరేంద్ర మోడీని సత్కరించి, సహచర ఎంపీలతో కలిసి శ్రీవారి ప్రతిమను అందజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**చిత్తూరు (ఢిల్లీ) ఆగస్టు 11/ఎల్లో సింగం**
దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్ హౌస్ లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీని,కేంద్ర విమానయాన శాఖామంత్రిలు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ఎంపీల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. రాష్ట్రానికి అత్యధిక నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి దోహధపడుతున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు సహచర ఎంపీలతో కలిసి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రధాని ని ఘనంగా సత్కరించి, తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేశారు. ఆపరేషన్ సిందూర్ ఘన విజయం పై ప్రధాని మోడీకి అభినందనలు తెలియజేశారు. అలాగే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలలో ఇనుమడింపజేస్తున్న నరేంద్ర మోడీ వెంటే తాము నడుస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దేశ సేవకు అంకితమవుతామని నినదించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.





# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

**డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే ఆలిండియా సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షురాలు జి బేబీ రాణి పిలుపునిచ్చారు.**

**రంపచోడవరం ఆగస్టు 10(ఎల్లో సింగం ప్రతినిధి):**
అంగన్వాడి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా జి బేబీ రాణి పాల్గొని మాట్లాడుతూ విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను ప్రతి శ్రామికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునివ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో 42 రోజులు పాటు అంగన్వాడీలు చేసిన సమ్మెలో భాగంగా ఇచ్చినటువంటి హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాప్ ల పేరుతో పని చేయనటువంటి సెల్ ఫోన్లతో పనిచేయలేక ఎంతో మానసిక ఒత్తిడికి గురై ఎంతోమంది అంగన్వాడీలు గుండెపోటుతో చనిపోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడీలకు అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకోవడం లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో పదివేల లోపు ఆదాయం వచ్చే వారికి అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని చెప్తూనే 7వేల వేతనాలు వస్తున్న మినీ వర్కర్స్, హెల్పర్స్ కి మాత్రం సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోవడం చాలా దుర్మార్గమైనదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా చేసినందుకు ప్రభుత్వ ఉద్యోగాలకు ఇచ్చినటువంటి బెనిఫిట్స్ ఇవ్వాలని, అంగన్వాడి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలకు ప్రతి శ్రామికుడు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా రంపచోడవరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల మైన



వైఖరి ప్రదర్శిస్తుందని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా వేట్టి చాకిరి చేయిస్తుందని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయమని న్యాయస్థానాలు చెప్తున్నప్పటికీ కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు ఈనాటికీ వాటిని అమలు చేయకుండా కార్మికులపై పని గంటల పెంచుతూ అధిక పని భారాన్ని పెంచుతూ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను స్టీల్ ప్లాంట్, బిఎస్ఎన్ఎల్, విద్యుత్, ఇలా అనేక సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ఆదాని అంబానీలకు కారు సౌకగా అమ్మేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి , జిల్లా నాయకులు సింగారమ్మ, జి బేబీ రాణి, లక్ష్మి, బేబీ, జె,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**
విలేజ్ హెల్త్ క్లినిక్ ను గ్రా మ ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. సోమవారం బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల బాడంగి మండలం ఆనవరం గ్రా మంలో విలేజ్ హెల్త్ క్లిని క్ ను ఎమ్మెల్యే బేబినా యన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యశాఖల(మ్యూచువల్ గ్రాం ట్) నుంచి రూ. 20.08 లక్షల నిధులతో ఈ భవ నం నిర్మించడం జరిగిం దని తెలిపారు. ఈ కార్య క్రమంలో బాడంగి మం డలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి,వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, సర్పంచ్ వాకాడ వెంక టనాయుడు,మాజీ ఎం పీపీ బొంతు త్రినాథ, పీఏసీఎస్ చైర్మన్ లచ్చు పతుల సత్యం,టీడీపీ నాయకులు ఏగిరెడ్డి శ్రీధ ర్, బలిజిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.



# సింగిల్ విండో చైర్మన్ గా భాస్కర్ రెడ్డి

**రేణిగుంట ఆగస్టు 11/ఎల్లో సింగం**
రేణిగుంట మండలం ప్రాథమిక పరపతి సంఘం చైర్మన్ గా పాత రేణిగుంటకు చెందిన భాస్కర్ రెడ్డి నీ నియమిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి ఆయన చేసిన సేవలను టిడిపి గుర్తించి సింగిల్ విండో చైర్మన్ గా నియమించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల రిషిత రెడ్డి, బొజ్జల బృందమ్మ, ముని చంద్రారెడ్డి, చెర్లొపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డిలకి మండల, పట్టణ నాయకులకు వెంకటాపురం గ్రామపంచాయతీ టిడిపి నాయకులకు పాత రేణిగుంట భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# టి. బి. ముక్త్ భారత్ అభియాన్ విజయంతం చేద్దాం.ఎమ్. పి. డి ఓ. మనోహర్ రాజు

**వాయల్పాడు.**
టి. బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని వాయల్పాడు ఎమ్. పి. డి. ఓ మనోహర్ రాజు అన్నారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మహిళా సంఘ సభ్యులకు టీబి వ్యాధి పై అవగాహన కల్పిస్తూ చికిత్స సమయం లో రోగి ఖాతా లో రు 1000/-జమ చేయడం జరుగుతుంది అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు.



అనంతరం టీబి పర్యవేక్షకులు నాగిరెడ్డి ఆధ్వర్యంలో టీబి పోస్టర్స్, కరపత్రాలు ఆవిష్కరణ చేశారు.. ఈ కార్యక్రమం లో డాక్టర్ రైసర్డ్ స్టీఫేన్, డిప్యూటీ ఎమ్. పి. డి. ఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ,టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి,ఏ. పి. ఎమ్ నరోత్తమ్ రెడ్డి, సి. సి. రెడ్డెప్ప, సి. హెచ్. ఓ అమృత, ఏ. ఎన్. ఎమ్. సరోజమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో నేడు “తిరంగా ర్యాలీ”..




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**
ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన త్రివిధ దళాల సైన్యానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి ముగడ అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం గం? 9:30 లకు బొబ్బిలి పట్టణంలో ఉన్న అంబే ద్కర్ విగ్రహం దగ్గర నుం చి ఈ ర్యాలీని ప్రారంభి స్తారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే బేబినాయన పాల్గొంటారని బీజేపీ జి ల్లా కార్యదర్శి ముగడ అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఈ తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు...

# రేణిగుంట గంగమ్మ జాతర వైభవంగా ఊరేగింపు

**రేణిగుంట ఆగస్టు 11/ఎల్లో సింగం**
తిరుపతి జిల్లా రేణిగుంట గంగమ్మ తల్లి గంగ జాతర మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రతిరూపమైన గేరిగ ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. పురవీధుల్లో అడుగడుగునా భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కాయ, కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రేణిగుంట పట్టణంలో గ్రామ దేవత గా వెలసిన గంగమ్మ తల్లికి గంగ జాతర మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. సోమవారం అమ్మవారికి ప్రతిరూపమైన గే రిగ ను అలంకరించి, అమ్మవారికి అత్తవారి ఇల్లైన గ్రామ చాకలి విశేషాలంకరణలో తలపై గే రిగ ను పెట్టుకుని డప్పుల దరువులు , పంబల వాయిద్యాల నడుమ పట్టణంలోని ప్రతి వీధిలో ఊరేగారు. అడుగడుగునా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించి కాయ, కర్పురాలు సమర్పించారు. మంగళవారం ప్రధానంగా జరగనున్న గంగ జాతర మహోత్సవాలకు సర్వం అమ్మవారికి ప్రతిరూపమైన గే రిగ ను అలంకరించి, అమ్మవారికి అత్తవారి ఇల్లైన గ్రామ చాకలి విశేషాలంకరణలో తలపై గే రిగ ను పెట్టుకుని డప్పుల దరువులు , పంబల వాయిద్యాల నడుమ పట్టణంలోని ప్రతి వీధిలో ఊరేగారు. అడుగడుగునా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించి కాయ, కర్పురాలు సమర్పించారు. మంగళవారం ప్రధానంగా జరగనున్న గంగ జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. అధిక సంఖ్యలో మంగళవారం ఆలయ ఆవరణలో పొంగళ్ళు పెట్టేందుకు భక్తులు వస్తారు. దానికి అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక భారీ గేట్లు ఏర్పాటు చేశారు. రేణిగుంట పోలీస్ అధికారుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను కమిటీ సభ్యులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జునరెడ్డి, సదాశివరెడ్డి, జ్యోతి నారాయణ, ఉమేష్ ముదిరాజ్, లక్ష్మణ్ రెడ్డి, వి ఆర్ రావణ, చినబాబు, సూరి, రేణు ,భాస్కర్, వార్డు సభ్యులు ఎంజి రాజేష్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారిపై ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ప్రభుత్వ భవనాల్లో దుకాణాలు నడుపుతున్న యజమానులు సకాలంలో అద్దె చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని
- ప్రారిశుద్ధ్య నిర్వాహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేదిలేదు

టెక్కలి( ఎల్లో సింగం ప్రతినిధి ): టెక్కలి కేంద్రంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. సోమవారం టెక్కలి పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ టెక్కలి కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా పారిశద్ధ్యం నిర్వాహణలో ఎక్కడ రాజీ పడకుండా ఉండాలని అధికారులు ఈ విషయంలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. విద్యుత్తు సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని, అన్ని వీధుల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నారు. అదేవిధంగాప్రభుత్వ భవనాల్లో దుకాణాలు నడుపుతున్న యజమానులు సకాలంలో అద్దె చెల్లించే విధంగా చూడాలని సూచించారు. మొత్తం 58 దుకాణాలు ఉన్నాయని అధికారులు మంత్రి వర్యులకు వివరించారు. సకాలంలో చెల్లించని వారిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చేల్లించే విధంగా చర్యలు ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చేల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయ మార్గం వచ్చే విధంగా అధికారులు చొరవతో తీసుకోవాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని



అన్నారు. టెక్కలి ఆర్టీవో కార్యాలయంలో అర్హత ఉన్నవారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నాను. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# ఈనాడు సీనియర్ సబ్ ఎడిటర్ కడియం ఆచార్య అమర్ స్మారక జ్ఞాపిక అందుకోవడం పూర్వ జన్మ సుకృతం

## సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ నేమాల

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి..... ఈనాడు పత్రిక ప్రారంభ %శీ% నుంచి సీనియర్ సబ్ ఎడిటర్ గా పనిచేసి 19 96లో రిటైరై గత నెలలో పరమపదించిన కడియం ఆచార్య అమర్ స్మారక ఉపన్యాస సభను ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో సోమవారం ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ జర్నలిజం పూర్వ విభాగాధిపతి, ఒంగోలు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం విసి డివిఆర్ మూర్తి హాజరై జర్నలిజం విలువలు ప్రస్తుత పోకడలు అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఈ స్మారక వుపన్యాస కార్యక్రమానికిఆచార్య అమర్ తో కలిసి పనిచేసినఈనాడు చీఫ్ ఎడిటర్ (రిటైర్డ్) బి.సర్వేశ్వరరావు, పి వెంకటేశంలు హాజరై ఆయనతో వారికున్న అనుబంధాన్ని.., జర్నలిజం వృత్తిలో ఆయనకున్న నైపుణ్యం,నిబద్ధత క్రమశిక్షణను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని పలువురు పత్రికా సంపాదకులకు ఉపసంపాదకులు పాత్రికేయులకు ఆచార్య అమర్ స్మారక జ్ఞాపికలను సర్వేశ్వరరావు, వెంకటేశంలచే అందజేశారు. ఈ సందర్భంగా వారితో పాటు జ్ఞాపిక అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ నేమాల హేమసుందరరావు మాట్లాడుతూ తాను కూడా 1997-98 మధ్య కాలంలో గాజువాక ప్రాంతంలో ఈనాడు న్యూస్ కంట్రిబ్యూటర్ గాఈ కార్యక్రమ అతిథులు వెంకటేశం ఎడిషన్ ఇంచార్జిగా..,న్యూస్ బ్యూరో ఇంచార్జ్ సర్వేశ్వరరావుల వద్ద పని చేయడం




గర్వకారణంగా ఉందన్నారు.అలాగే ఈనాడు సీనియర్ సబ్ ఎడిటర్ కడియం ఆచార్య అమర్ స్మారక జ్ఞాపిక వారిచే అందుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు.వేదిక మీద వారివురు నన్ను గుర్తించి అభినందించడం ఆనందదాయకమన్నారు.తనకీ అద్భుతమైన అవకాశం కల్పించిన జాప్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేఎం కీర్తన, జేవీకే అప్పలరాజుతో పాటు దివంగత ఆచార్య అమర్ కుటుంబ సభ్యులకుడాక్టర్ నేమాల కృతజ్ఞతలు తెలిపారు.

# మీ రోత రాతలు మానుకోకపోతే.. తీవ్ర పరిణామాలు ఉంటాయి

- సాక్షి పత్రికకు స్టోర్ డీలర్ సంఘం నాయకుల హెచ్చరిక
- మా ఎమ్మెల్యేపై అభిమానంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే మీకేంటి బాధ...?
- డబ్బులు వసూళ్లు చేసినట్టు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా..?
- మా పార్టీలో ఓ నేతతో పాటు మీకు తగిన బుద్ధి చెప్తాం




మా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై అభిమానంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే.. సాక్షి పత్రికకు వచ్చిన బాధ ఏంటో అర్థం కావడంలేదని.. స్టోర్ డీలర్ సంఘం నాయకులు అన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ వర్గ స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.రాము, తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర సమితి నాయకుడు మణిరవి వాల్మీకి, డీలర్లు నారాయణస్వామి, శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలకు స్టోర్ డీలర్లతో బలవంతపు వసూళ్లు అంటూ సాక్షి పత్రిక రాసిన వార్తలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మేము డబ్బులు వసూలు చేసినట్టు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అంటూ నిలదీశారు. ఎవరు చెబితే ఈ వార్తలు రాశారని ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా అర్బన్ ఎమ్మెల్యే పై ఇలా విషం చిమ్ముతున్నారన్నారు. కేవలం ఒక్క దగ్గుపాటిపై మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా.. ఎమ్మెల్యేలపై ఇలాంటి వార్తలే రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వారి అధినేత లిక్కర్స్ స్కామ్ లో ఇరుక్కుపోయి ప్రజల ముందు దిగజారి పోయారన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు ఎమ్మెల్యేలపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. మా పార్టీలో కూడా కొందరు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తూ మీలాంటి వారికి సహకరిస్తున్నారన్నారు. మా పార్టీలో కొందరు నేతలు చేస్తున్న వ్యవహారం మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి నీచపురాతలు మానుకోకపోతే.. సాక్షి పత్రికకు ఎలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసునని హెచ్చరించారు. అవసరమైతే పరువు నష్టం దావా వేసేందుకు కూడా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు దలవాయి వెంకటేష్, జయప్రకాష్ బాలా, మహేష్, కులందర్, బాలాజీ, హేమంత్, భరత్, అశోక్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేట గ్రామపంచాయతీ ద్వారా ఆర్వో ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగు నీరు




దేవీపట్నం ఆగస్టు 11( ఎల్లో సింగం ప్రతినిధి ): సత్యసాయి వాటర్ పథకం కార్మికులు గత 35 రోజుల నుంచి గత 19 నెలల నుంచి జీతాలు ఇవ్వటం లేదని సమ్మె చేయడంతో చాలా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయినది దీని కారణముగా చాలామంది గ్రామ ప్రజలు బయట నుంచి నీరు తెచ్చుకుని తాగటం వల్ల కొంతమంది చెరువుల నుంచి బావుల నుంచి తాగడానికి నీరు తీసుకెళ్తూ అనేక రోగాల బారిన పడుతున్నారు కొంతమంది దగ్గు, జలుబు,జ్వరంతో బాధపడుతున్నారు ఇందుకూరుపేట గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ కారం కృష్ణ బాబు ఆధ్వర్యంలో ఇందుకూరుపేట గ్రామంలో స్థానిక రామాలయం సెంటర్ ఎదురుగా ఉన్న ఆర్వో ప్లాంట్ ను ప్రజలకు మంచి నాణ్యత మైన నీటిని ఇవ్వాలని ఉద్దేశంతో ప్రారంభించడం జరిగినది ఈ మంచినీటి పథకం ఇందుకూరుపేట గ్రామ ప్రజలకు ఉదయం సాయంత్రం ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు కాబట్టి ఇక్కడ గ్రామ ప్రజలు అందుబాటులో ఉన్న స్వచ్ఛమైన ఆర్వో ప్లాంట్ నీటిని ను ఉపయోగించుకోవాల్సిందిగా కోరడం జరిగినది చాలా రోజుల తర్వాత ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించము పై గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయనగరం లో “సుపరిపాలనలో తొలి అడుగు’



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్ “సుపరిపాలనలో తొలి అడుగు” కార్యక్రమంలో భాగంగా ఈరోజు 35వ మరియు 36వ డివిజన్లకు సంబంధించి గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు 36వ డివిజన్ గాంధీనగర్ కెనరా బ్యాంకు ఎదురుగా గల వీధిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి అనంతరం గాంధీనగర్ మహిళా ప్రాంగణం రోడ్డులో (డీ మార్ట్ దగ్గరలో) సమావేశం నిర్వహించడం జరిగింది. తదుపరి విజయనగరం మండలం బడుకొండపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి సమావేశం నిర్వహించడం జరిగింది.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**- జిల్లా కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర**
**- జాతీయ జెండాతో ర్యాలీలో పాల్గొన్న మంత్రి**
**- దేశభక్తి జ్వాలతో సాగిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ**
**- ఆక్వా రంగ అభివృద్ధికి నిపుణుల అభిప్రాయం తీసుకుంటాం**

శ్రీకాకుళం(ఎల్లో సింగం ప్రతినిధి): స్వా తంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటుకోవాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి వర్యులు పాల్గొన్నారు. స్థనిక సూర్యమహాల్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు జాతీయ జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగాస్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్ట్ 15) నాడు జిల్లాలో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్%-%2047 సంకల్పానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దేశం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళు లర్పించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష పలు కళాశాలల విద్యార్థులు, యువకులు, అధికారులు పాల్గొన్నారు.

**ఆక్వా రంగ అభివృద్ధికి నిపుణుల అభిప్రాయం తీసుకుంటాం**

ట్రంప్ ప్రభావం మన దేశంపైనే కాదు అన్ని దేశాలపై పడిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ విషయంపై ఆక్వా రంగ అభివృద్ధికి నిపుణుల అభిప్రాయం తీసుకుంటామని చెప్పారు. ఆక్వారంగానికి నష్టం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతందని అన్నారు ఆక్వారంగంపై ఎల్లుండి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.



# రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభమ్ నొఖ్వాల్





రంపచోడవరం ఆగస్టు 11 (ఎల్లో సింగం ప్రతినిధి): సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో నూతన సబ్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరణ కొరకు వచ్చిన నూతన సబ్ కలెక్టర్ వారిని సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఆహ్వానించడం జరిగింది. స్థానిక సాయిబాబా పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, శశాంక్ శర్మ వేదమంత్రాలతో నూతన సబ్ కలెక్టర్ గా శుభమ్ నొఖ్వాల్ పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ శుభమ్ నొఖ్వాల్ మాట్లాడుతూ నేను 2023 సంవత్సరంలో సివిల్ సర్వీసేస్ ద్వారా ఐఏఎస్ అధికారిగా ఎంపిక అవ్వడం జరిగిందని అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేయడం జరిగిందని అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం సబ్ కలెక్టర్ గా నియమించడం జరిగిందని అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం సబ్ కలెక్టర్ గా నియమించడం జరిగిందని ఆయన అన్నారు.గిరిజన ప్రాంతంలోని రెవిన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వ నిబంధన ప్రకారం నిత్యవసర సరుకులు సరఫరా చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు సరిత, శివ, త్రిమూర్తులు, సి హెచ్ చంటి, డి వై ఎస్ ఓ శ్రీదేవి, అలెగ్జాండర్, దాసు, విజయశాంతి, అశోక్ తదితరులు నూతన సబ్ కలెక్టర్ వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# నెల్లూరు జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వి బి ఆర్

నెల్లూరు నగరం ఆగస్టు 11 (ఎల్లో సింగం ప్రతినిధి): నెల్లూరు నగర అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి నడుం బిగించారు. ఆర్థికంగా స్థిరపడిన దీ నెల్లూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్, అర్బన్ ఆర్యవైశ్య సంఘం, నెల్లూరు డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలను కలిసి పి 4 లో భాగస్వాములు కావాలని వేమిరెడ్డి విజయభాస్కర్ కోరారు. మంత్రి నారాయణ సూచనల మేరకు ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా సహకరిస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముందుకు రావాలని వేమిరెడ్డి కోరారు. సానుకూలంగా స్పందించిన అసోసియేషన్ నేతలు మంత్రి నారాయణ ఓ మంచి సంకల్పంతో నెల్లూరు నగరంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతగానో పాటుపడుతున్నారని, తమ వంతుగా ఆయనకు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ నుడా చైర్మన్ ముక్కాలా ద్వారకానాథ్, ఆరవ డివిజన్ అధ్యక్షుడు కొండ ప్రవీణ్ నెల్లూరు డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ**



అసోసియేషన్ నేతలు ముంగర నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కిషోర్ రెడ్డి, మల్లికార్జున, సురేంద్ర, శేషారెడ్డి పాల్గొన్నారు

## "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి



రాజమహేంద్రవరం, (ఎల్లో సింగం ప్రతినిధి): సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎంపీడీవోలు, తహసీల్దార్లు, జిల్లా అధికారులు పాల్గొన్న దృశ్యమాధ్యమ సమావేశంలో కీలక సూచనలు చేశారు. కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపునిచ్చి, "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా లోని అన్ని మండలాల్లో తప్పక నిర్వహించాలని తహసీల్దారులను ఆదేశించారు. చిన్నపిల్లలు, సైనికులు, వృద్ధులు, ప్రజా ప్రతినిధులు సహా అందరిని ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని తెలిపారు. అమృత్ సరోవర్ ప్రాజెక్టులు, నెహ్రూ యువ కేంద్రాలు, మోడల్ గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసి, వీడియోలను అధికారిక వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయడానికి ఎంపీడీవోలపై బాధ్యత ఉందని, నగదు అందిన తర్వాత కూడా నిర్మాణాలు ఆలస్యమవుతున్న కారణాలు తెలుసుకోవాలని సూచించారు. కొందరు అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, 800 మియావకి మొక్కలు నాటిన రాజానగరం ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం సమస్యలు, ఆధార్ నంబర్ సీడింగ్ లో తప్పుడు వివరాలు సరిచేయడం, ఎన్పీసీఐ వెంటనే యాక్టివేట్ చేయడం వంటి విషయాలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ లో ఉండే తప్పులు పాసుపుస్తకాలలో సమస్యలుగా మారకుండా వాటిని సరిదిద్దాలని, ముద్రణలో దొర్లిన తప్పులను గుర్తించి సరిచేయాలని కలెక్టర్ చెప్పారు. రీ సర్వే రెండవ దశలో చురుకైన పనితీరు ఉండాలని, ఈ నెలాఖరులో నీటి తీరువా పన్ను చెల్లింపు సమయానికి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ చిన్న రాముడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగంతో వెళ్తే చర్యలు

సీతంపేట ఆగస్ట్ 11(ఎల్లో సింగం) వాహనదారులు మితిమీరి వేగంతో వెళ్తే శాఖాపరమైనచర్యలుతప్పవని సీతంపేట ఎస్సై పై అమ్మనరావు హెచ్చరించారు.సోమవారంసీతంపేట సంత మార్కెట్లో ప్రజలకు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఓవర్ స్పీడ్తో వెళ్తే చర్యలుతీసుకుంటామన్నారు. అతివేగంగా ప్రయాణించడం వల్ల ఎక్కువగాప్రమాదాలు జరుగుతున్నాయని అవగాహన కల్పించారు. కొండ దిగినప్పుడువాహన చోదకులు సెల్ఫ్ ఆపకుండా ఇంజన్ స్టార్టింగ్లోగేర్లోనేరావాలన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు రోడ్డు ప్రమాదంలోనివారణకుఅందరూసహకరించాలని కోరారు.

# ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని హెూంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశాం

**- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి**
**- జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి అమిత్ షాతో సమావేశం**
**- ఆర్డిటి పై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం (ఎల్లో సింగం ప్రతినిధి): అనంతపురం జిల్లాలో గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసినట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి ఎంపీలతో కలిసి ఆయన ఆదివారం రోజు ఢిల్లీకి వెళ్లారు. సోమవారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ వ్యవహారాల ఇన్చార్జ్ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. జిల్లాలో ఆర్డిటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో గురించి ఎమ్మెల్యేలు, ఎంపీలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్డిటి కోసం ఏపీలో ఉన్న ఎంపీలు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కలిసి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు అన్ని అంశాలు వివరించామన్నారు. ఆర్డిటి లాంటి సంస్థ లేకుండా జిల్లాని ఊహించలేమని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశీ విరాళాల ఆధారంగానే ఆర్డిటి సంస్థ నడుస్తోందని.. ఇలాంటి సమయంలో నిధులు ఆగిపోతే సేవా కార్యక్రమాలు కూడా ఉండవన్నారు. కొన్ని వేల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడి ఉన్నాయని దగ్గుపాటి అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా



ఈ అంశం గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. త్వరలోనే దీనికి సంబంధించి సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- పరిశ్రమల్లో భద్రతకు పెద్దపీట వేస్తున్నాము.**
**- కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాము.**
**- ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీల భర్తీకి అనుమతి**
**- ఈఎస్ఐ వైద్యశాలల్లో వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతులు**
**- ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది.**
**- రాష్ట్రంలో త్వరలో 7వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేయనున్నాము.**
**- ఈఎస్ఐ వైద్యశాలకు ఎస్ బి ఐ సహకారంతో రెండు అంబులెన్స్ లు**
**- శ్రీ. వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా**

కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖామాత్యులు శ్రీ. వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కోనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు. ప్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కర్మాగారాల్లో ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాటి నివారణకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను 24 గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ది రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ. 43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర స్థితిని నుంచి రక్షించడానికి అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ప్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి




సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది. ఈ నెల 4 న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జేఎన్టీయూ-అనంతపురం, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు. ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్షిప్ కు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయా కర్మాగారాల కార్మికులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ప్రమాదం జరిగితే రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయా కర్మాగారాల కార్మికులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ప్రమాదం జరిగితే రూట్ కాజ్ ఎనాలసిస్ ద్వారా విశ్లేషించి, భవిష్యత్తులో మరో సారి ప్రమాదం జరగకుండ తీసుకోవాల్సిన చర్యలను యూనివర్సిటీ బృందాలు సూచిస్తాయన్నారు. అనంతరం ఎస్ బి ఐ అందించిన రెండు అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ కార్యదర్శి శేషగిరిబాబు, డైరక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ మోహనరావు, జెఎన్టీయూ-కాకినాడ రిజిస్ట్రార్ ఆర్. శ్రీనివాసరావు, ఎస్ బి ఐ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీమతి. సీతాక్షి సింగ్, ఈఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా.. హర్ ఘర్ తిరంగా..

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, (ఎల్లో సింగం ప్రతినిధి): ప్రతి మదిలో, ప్రతి ఇంటిపైనా దేశభక్తిని చాటిచెప్పేలా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోందని.. ప్రతి గుండె ఉప్పొంగేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పంద్రాగస్టు వేడుకులకు సిద్ధమవుతున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయవాడ ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ, పోలీస్, యువజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు వాకర్స్ సరిహద్దుల్లో మన వీర సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని.. ఆపరేషన్ సిందూర్ మన దేశ సత్తాను చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఏదో ఒక రోజుకి పరిమితం కాకుండా ప్రతి హృదయమూ త్రివర్ణ పతాక ఐక్యతా స్ఫూర్తిని నింపుకొని ప్రతిరోజూ ముందడుగు వేయాలని, ప్రతిఒక్కరూ దేశ సమగ్రాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా వంటి గొప్ప కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నందుకు గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.




YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in